www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 21 ఫిబ్రవరి 2024

5

తూర్పుగోదావరి

టిడిపి సీనియర్ నాయకుడు మల్లిపూడి మృతి

నల్లజర్ల : టిడిపి సీనియర్ నాయకుడు మల్లిపూడి భాస్కరరావు సోమవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. పార్టీ నాయకులు తొలి మాజీ ఎంపీపీ డాక్టర్ మల్లిపూడి చినబాబూరావు మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి భాస్కరరావు పార్టీలో చురుకైన పాత్ర పోషించారన్నారు. ఆయన మృతికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు, గ్రామ నాయకులు నిమ్మలపూడి ప్రసాద్, కండెపు వెంకటరత్నం, మాజీ సర్పంచ్ మల్లిపూడి కృష్ణారావు, నాయకులు చటారి శ్రీను, యలమర్తి ప్రసాద్ సంతాపం తెలిపారు. భాస్కరరావు భౌతికకాయంపై పార్టీ జెండాను కప్పి నివాళులిర్పంచారు.

కింకర్తవ్యం..?

రాజహేంద్రవరం సిటీ, రూరల్‌లో పోటీ లేనట్లేనా..?
టిడిపి నేతల్లో మొదలైన అంతర్మధనం
పవన్ సమీక్ష అనంతరం మారిన పరిణామాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కిం. కర్తవ్యం ఏంటి? ఇప్పుడేం చేయాలి.? అంటూ రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజక వర్గాల టిడిపి శ్రేణుల్లో అంతర్మధనం మొదలైంది. ముఖ్యనేతల నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకూ ఈ ప్రశ్న వెంటాడుతోంది. టిడిపి, జనసేన పొత్తు నేపథ్యంలో అసెంబ్లీ స్థానాల పోటీపై కొంత కాలంగా ఉత్కంఠ నెలకొన్న విషయం విధితమే. జిల్లాలోని 7 నియోజక వర్గాల్లో టిడిపికి క్షేత్రస్థాయి వరకూ బలమైన కేడర్ ఉందని చెబుతుండగా, సామాజిక వర్గ సమీకరణలతో జనసేన అభ్యర్థులు పోటీకి సై అంటున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే రాజానగరం నుంచి జనసేన పోటీ చేస్తోందని ప్రకటించారు. తాజాగా జిల్లాలోని ముఖ్యనేతలతో మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశం అనంతరం పవన్ కళ్యాణ్ ఎటువంటి ప్రకటనా చేయలేదు. కాని రాజమహేంద్రవరం రూరల్ నుంచి తాను బరిలో నిలబడతానని జనసేన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ ప్రకటించారు. బిజెపి నేత సోము వీర్రాజు రాజమహేంద్రవరం సిటీ నుంచి లేదా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తానని గతంలో ప్రకటించిన విషయం విధితమే. బిజెపి ఎంపీ అభ్యర్థిగా దగ్గుబాటి పురంధేశ్వరి రాజమహేంద్రవరం నుంచి బరిలో ఉంటారనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. కొన్ని రోజులుగా టిడిపి అధినేత చంద్రబాబు బిజెపితో సైతం పొత్తు కోసం ప్రయత్నిస్తున్న విషయం విధితమే. ఈ మేరకు ఢిల్లీ స్థాయిలో చర్చలు జరుపుతున్నారు. సీట్ల కేటాయింపులు, సర్దుభాట్లు గురించి ప్రకటించడమే ఇక తరువాయి. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం సిటీ నియోజక వర్గం కూడా పొత్తులో భాగంగా బిజెపికి కేటాయిస్తే దాదాపుగా టిడిపి పోటీలో లేనట్లేననే ఆందోళన టిడిపి నేతలను వెంటాడుతోంది. ఆ పార్టీకి కంచుకోట అయిన రాజమహేంద్రవరం సిటీ, రూరల్ స్థానాల్లో పోటీకి దూరమనే సంకేతాలు వినిపిస్తున్నాయి. 2019లో రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి విజయదుంధుభి మోగించిన విషయం విధితమే. ఇంతటి ఫ్యాన్ గాలిలోనూ రాజమహేంద్రవరం సిటీ, రూరల్ స్థానాల్లో సైకిల్ నిలదొక్కుకుంది. విజయం సొంతం చేసుకుంది. ఈ రెండు నియోజక వర్గాల్లోనూ అభ్యర్థులిద్దరూ సుమారు 15 వేలకు పైగా మెజారిటీతో గెలుపొందారు. ఆదిరెడ్డి అప్పారావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి చొరవతో టిడిపికి క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఉండటంతో విజయం వరించింది. అయితే ప్రస్తుతం అధినేత నిర్ణయాలు ముఖ్యనేతల నుంచి క్షేత్రస్థాయి నేతల వరకూ ఆందోళనకు గురి చేస్తున్నాయి.రాజాగనరంలో టిడిపిలో ఇప్పటికే ముసలం మొదలైన విషయం విధితమే. జనసేనకు సహకరించబోమని అక్కడి టిడిపి శ్రేణులు స్పష్టం చేశాయి. రాజమహేంద్రవరం సిటీ, రూరల్ స్థానాలపై తాత్సార్యం చేయకుండా స్పష్టత ఇవ్వాలని కేడర్ కోరుకుంటున్నారు. అధినేత ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారు.

రూరల్ టిక్కెట్ కందులకే...

జిల్లా నేతలతో జనసేనాని సమీక్ష
సిట్ల సర్దుబాటు నేపథ్యంలో దిశానిర్ధేశం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరంప్రతినిధి

రాజమహేంద్రవరం రూరల్ టిక్కెట్‌ను కందుల దుర్గేష్‌కు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఖరారు చేశారు. ఈ విషయాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల ఇన్‌ఛార్జిలతో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మంగళవారం సమావేశం అయ్యారు. గెయిల్ సమీపంలోని పార్టీ కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రామనికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ అధ్యక్షత వహించారు. జనసేన, టిడిపి పొత్తు నేపథ్యంలో పలు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో పోటీపై ఉత్కంఠ నెలకొన్న విషయం విధితమే. తాజాగా రాజాగనగరం, అనపర్తి, రాజమహేంద్రవరం సిటీ, రూరల్ ముఖ్యనేతలతో సీట్ల సర్దుబాటు సంయుక్త కార్యచరణపై దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.

రాజమహేంద్రవరం రూరల్ నుంచే పోటీ : కందుల దుర్గేష్

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సమావేశం అనంతరం అనంతరం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ మీడియాతో మాట్లాడారు. రాజమహేంద్రవరం రూరల్‌లో జనసేన పోటీ చేస్తోందని స్పష్టం చేశారు. ఇక్కడ నుంచి తాను పోటీలో ఉన్నట్టు తెలిపారు.

ఎ

కొంతకాలంగా ఈ స్థానంపై ఉత్కంఠ నెలకొన్న విషయం విధితమే. టిడిపి సీనియర్ నేత, ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి రూరల్ నుంచి టిడిపి బరిలో ఉంటుందని, తానే అభ్యర్థినని గతంలోనే ప్రకటించారు. అయితే తాజా ప్రకటనతో గోరంట్ల సీటుపై నీలిమేఘాలు కమ్ముకున్నారు. ఇదిలా ఉండగా రూరల్ సీటు కేటాయించడంతో జనసైనికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మళ్లీ పెద్దపులి అలజడి

గోపాలపురం మండలంలో సంచారం

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం మండలంలో మళ్లీ పెద్దపులి అలజడి రేగింది. మండలంలోని పెద్దాపురం, చెరకుమిల్లి గ్రామాల మధ్య పోలవరం కుడి కాలువ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తుందని, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని రాజమహేంద్రవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎల్.ధనరాజు తెలిపారు. మంగళవారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ధనరాజు మాట్లాడుతూ పెద్దపులి సోమవారం సాయంత్రం వింజరం వద్ద ఉన్నట్టుగా గుర్తించామన్నారు. మంగళవారం ఉదయం దేవరపల్లి మండలం బందపురం గ్రామ శివారు వరకు వచ్చి తిరుగు ముఖం పట్టిందన్నారు. ప్రస్తుతం పెద్ద పులి కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. పెద్దాపురం, చెరుకుమిల్లి గ్రామాల మధ్య పోలవరం కుడి కాలువ ప్రాంతంలో ఉందని, త్వరలో పాపికొండల అభయారణ్యంలోకి వెళ్లే అవకాశం ఉందన్నారు. సాయంత్రం 5

గంటలు దాటిన తర్వాత ప్రజలు ఇంటికే పరిమితమవ్వాలన్నారు. పొగాకు తోటల్లో పనులకు వెళ్లే వారు పనులు వాయిదా వేసుకోవాలన్నారు. ఈ ఆపరేషన్‌లో ఎఫ్‌ఆర్‌ఒ వేణుగోపాల్, ఎబిఒ కార్తిక్, శ్రీను, పోలవరం రేంజ్ సిబ్బంది, వన్యప్రాణి సంరక్షణ సిబ్బంది వారు పాల్గొన్నారు.

పాస్టర్లతో మద్దిపాటి సమావేశం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని పాస్టర్లతో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు మంగళశారం సమావేశమయ్యారు. గోపాలపురంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీధర్ నివాసంలో ఈ ఆత్మీయ సమవేశం జరిగింది. టిడిపి మండల అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిపాటి వెంకటరాజు మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి సుస్థిర పాలనకు నమ్మకస్తులైన నాయకులను ఎన్నుకొనేలా ప్రార్థించాలని కోరారు. ఎన్నికలత్తో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం పాస్టర్లకు నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొర్లపాటి రాము, వడ్లమూడి రమేష్, గద్దె హరిబాబు, నూతంగిదొరబాబు, యంత్రప్రగడ మంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జిటి బృందం ఇసుక ర్యాంపుల పరిశీలన

ప్రజాశక్తి- కడియం

కడియం మండలంలో కడియపులంక, వేమగిరి, బుర్రిలంక, కాటన్ బ్యారేజి గోదావరి దిగువ ప్రాంతాల్లోని ఇసుక ర్యాంపులను కేంద్ర గ్రీన్ ట్రిబ్యునల్ కమిటీ సభ్యులు మంగళవారం కలెక్టర్ కె.మాధవీలతతో కలిసి పర్యటించారు. కేంద్ర గ్రీన్ ట్రిబ్యునల్ బృంద సభ్యులు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రీజినల్ డైరెక్టరేట్, చెన్నై శాస్త్రవేత్త డి.సౌమ్య, పర్యావరణ కాలుష్య నియంత్రణ ఇంజినీర్ బిహెచ్‌ఎల్.సందీప్ రెడ్డి, ధవళేశ్వరం గోదావరి డెల్టా సిస్టమ్ సిఇ ఆర్.సతీష్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్, జిల్లా మైన్స్, జియాలజీ ఎం.సుబ్రహ్మణ్యం తదితరులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఇరిగేషన్ హెడ్‌వర్క్స్ ఇఇ ఆర్.కాశీవిశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాంపులను

అనంతరం కలెక్టర్ మాధవీలత సర్ అర్థర్ కాటన్ బ్యారేజ్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. కోనసీమ జిల్లాకి చెందిన బొబ్బర్లంక, పిచ్చుకల్లంక వద్ద కొన్ని పనులు పెండింగులో ఉన్నాయనీ, వాటినీ చేపట్టే నిమిత్తం ప్రతిపాదనలు పంపినట్లు ఇరిగేషన్ అధికారులు కలెక్టర్‌కి వివరించారు.

కారు

డ్రైవర్ల సంక్షేమానికి టిడిపి భరోసా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కారు డ్రైవర్ల సంక్షేమానికి టిడిపి పూర్తి భరోసానిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కారు డ్రైవర్లు అసోసియేషన్‌గా ఏర్పడ్డారు. గోకులపాటి రమేష్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది టిడిపిలో చేరారు. వారందరికీ ఆదిరెడ్డి శ్రీనివాస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మరో నెలన్నరలో టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి రాబోతుందన్నారు. వెనువెంటనే డ్రైవర్ల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. జె-ట్యాక్సులన్నీ రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్‌ను టిఎన్‌టియుసిలో భాగమైతే సమస్యలకు సత్వర పరిష్కారానికి కృషి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కాశి నవీన్‌కుమార్, వాసిరెడ్డి రాంబాబు, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, బిసి సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

'నన్నయ'కి రూ.20 కోట్ల నిధుల విడుదల

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాల కోసం ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ (పిఎం-ఉష) పథకంలో భాగంగా రూ.20కోట్ల నిధులు మంజూరయ్యాయి. రాజమహేంద్రవరంలో ఎంపీ మార్గని భారత్‌రామ్, ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు దీనిపై యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో పీఎం ఉష బడ్జెట్ ప్రకటన ప్రారంభోత్సవాన్ని ఆన్‌లైన్‌లో వీక్షించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడారు. విశ్వవిద్యాలయాలకు పిఎం - ఉష ఆధ్వర్యంలో 78 ప్రాజెక్టులకు రూ.3,600 కోట్లకు పైగా బడ్జెట్‌ను ప్రధాని నరేంద్ర మోడీ జమ్మూ కాశ్మీర్ నుంచి ప్రకటించారన్నారు. దీనిలో నన్నయ్య విశ్వవిద్యాలయానికి కేటాయించిన రూ.20 కోట్లలో రూ.10 కోట్లతో విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ లెర్నింగ్ అండ్ రీసెర్చ్ కోసం మల్టీపర్పస్ బిల్డింగ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. మిగిలిన రూ.10 కోట్లతో

ఎంపీ

ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలు తరగతి గదులు, హాస్టళ పునరుద్ధరిస్తామని, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, జియో ఇన్ఫర్మేటిక్స్, ఆక్వా కల్చర్ వంటి కోర్సుల ప్రయోగశాల, డిజిటల్ రిసోర్స్ సెంటర్‌ను స్థాపించడానికి, ఆన్‌లైన్ లెయర్, టీచింగ్, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్, విద్యార్థులకు ఉపాధి కల్పించడానికి, అల్యూమిని కనెక్ట్ పోర్టల్ వంటివి ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించామన్నారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఖేలో ఇండియా ద్వారా రూ.8 కోట్లకు పైగా నిధులతో ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా విసి ఆచార్య పద్మరాజు, ఎంపీ మార్గాని భరత్‌ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, హానరరీ ప్రొఫెసర్ కెవి.రావు, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య పి.సురేష్ వర్మ, మెంబర్ గంధం నారాయణరావు, రాజమహేంద్రి కాలేజ్ టీ.కె. విశ్వేశ్వరరెడ్డి, ఆదిత్య కాలేజ్ డాక్టర్ సుగుణ, విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, అధికారులు, అధ్యాపకులు అనూరా అలోమినీ అసోసియేషన్ నాయకులు, ఆయా కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.3.5 కోట్లతో డ్రెయినేజీ పనులకు శ్రీకారం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరం, బొమ్మూరు గ్రామాల్లో రూ.3.5 కోట్లతో నిర్మించనున్న డ్రెయినేజీ పనులకు మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ స్థానిక నాయకులు, అధికారులతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడారు. రూరల్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తెస్తే సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజారోగ్య సంరక్షణే లక్ష్యంగా ప్రధానంగా గ్రామాల్లో పారిశుధ్యం, డ్రెయినేజీల పనులను ప్రారంభిస్తున్నామన్నారు. అలాగే రూ.2.5 కోట్లతో జలజీవన్

శిలాఫలకాన్ని

పథకంలో భాగంగా మంచినీటి పైపులైన్లు నిర్మించి ఇంటింటికీ తాగునీటిని అందిస్తామన్నారు. మరో రూ.50 లక్షలతో గోదావరి జలాలను అందించేందుకు ప్రస్తుతం ఉన్న రక్షిత మంచినీటి ట్యాంకుకి అదనంగా మరో ఓవర్ హెడ్ ట్యాంక్‌ను నిర్మించనున్నామని తెలిపారు. రూ.30లక్షలతో లక్ష్మీ జనార్ధన స్వామి కాలనీలో, రూ.23లక్షలతో ఎర్ర కొండ సాయి నగర్ కాలనీలో, రూ.10 లక్షలతో బ్యారేజీ కాలనీలోను, రూ..22 లక్షలతో బోట్ ఆఫీసు వీదిలో డ్రెయినేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డి.శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ శ్రీనివాసరావు, స్థానిక నాయకులు గోలి దేవకుమార్, బిసి సెల్ జిల్లా కార్యదర్శి డాక్టర్ సిహెచ్.సత్యగిరి, తలారి వరప్రసాద్, పి.భానుప్రసాద్, పి.బాసి, మెండా రాజేష్, రేగుళ్ల రాజు, పి.వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నిరసన

భోజన సమయంలో ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రభుత్వం దొడ్డి దారిన తీసుకొచ్చిన అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలంటూ మలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఉపాధ్యాయలు మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దున్నా దుర్గారావు మాట్లాడారు. జిఒ 117ను రద్దుచేసి ప్రాథమిక పాఠశాలను బతికించాలన్నారు. అన్ని ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ నాయకులు ఎం.మనోజ్ మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నోటీసులు, నిర్బంధాలు, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘువీరశాస్త్రి, రమణ, పాపారావు, చిట్టి రాజు, జయబాబు, నాగజ్యోతి, అనిత, శేషాబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిఐకు

జర్నలిస్టుపై దాడి దారుణం

ప్రజాశక్తి-కడియం

రాప్తాడులో జరిగిన సిఎం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడి దారుణం అని, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని మంగళవారం కడియంలో జర్నలిస్టులు డిమాండ్ చేశారు. దీనిపై కడియం సిఐ బి.తులసీధర్, డిప్యూటీ తహశీల్దార్ జనార్థన్‌కు మంగళవారం వినతి పత్రాలు అందించారు. వారు మాట్లాడుతూ సభకు సంబంధించిన దృశ్యాలను చిత్రీకరిస్తున్న ఫోటోగ్రాఫర్‌పై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరచడం అన్యాయమన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేవారు ఎలాంటి వారైనా ప్రజా కోర్టులో నిలబడాల్సిందేనని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాపాడి పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

జెఎఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కడియం

జగనన్న ఆరోగ్య సురక్ష(జెఎఎస్) శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు కోరారు. కడియం సచివాలయం -1 పరిధిలో మంగళవారం ఎంపిడిఒ జిఆర్.మనోజ్, డాక్టర్ ఎం.మణిజ్యోత్స్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ శిబిరంలో 376 మందికి వైద్యపరీక్షలు నిర్వహించిఉచితంగా మందులు అందించారు. 38 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యశ్రీకి ఇద్దరిని రిఫర్ చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ ఎన్.నాగసాయిమౌర్య, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ ఎం.ప్రశాంత్‌కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఎల్.మోహన వంశీ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఎవరికిచ్చినా... తరువాత ఆత్మహత్యలు చేసుకునేది మనమేరా...!!

వాలంటీర్ల సేవలు మరువలేనివి

రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వాలంటీర్ల సేవలు మరువలేనివని ఎంపీ మార్గాని భరత్ అన్నారు. నగరంలోని సుబ్రహ్మణ్యం మైదానంలో 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజలకు ఏ అవసరం వచ్చినా తామున్నామంటూ భరోసాగా ఉన్న వాలంటీర్లకు ఎన్ని అవార్డులిచ్చినా తక్కువేనన్నారు. కరోనా సమయంలో సైతం ఇంటింటికీ వెళ్లి సేవలందించిన ఘనత వారికే దక్కుతుందన్నారు. వాలంటీర్ల సేవల ద్వారా ప్రభుత్వానికి మంచి పేరువచ్చిందన్నారు. ఇటువంటి నిస్వార్థ వ్యవస్థపై ప్రతిపక్షాలు బురద జల్లడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక 'వాలంటీర్' వ్యవస్థ అన్నారు. ఆ వ్యవస్థను కాపాడుకుంటేనే పేదలంతా సుఖ సంతోషాలతో మనగలు గుతారన్నారు. నగరంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి కోర్టుల ద్వారా టిడిపి అడ్డుపడిందన్నారు. వారి కుట్రలను భగ్నం చేసి స్టే తొలగింపజేసుకుని విజయం సాధించామన్నారు. ఎన్నికలలోపే హామీ పత్రాలు తీసుకున్న వారందరికీ ఇళ్ల పట్టాలిచ్చే బాధ్యత తనదన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం లోక్‌సభ నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి తదితరులు మాట్లాడారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గరికిపాటి రాజారావు, బ్రహ్మజ్యోస్యుల సుబ్రహ్మణ్యం విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. వైఎస్ఆర్ చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. శాస్త్రీయ నత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పోలు విజయలక్ష్మి, అజ్జరపు వాసు, మాజీ అప్పారావు, పెంకె సురేష్, వార్డ్ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

విద్యార్థుల

పఠన సామర్థ్యాన్ని పెంచాలి : డిఎస్ఇఒ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యార్థులలో పఠన సామర్థ్యాన్ని పెంచాలని జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి వాసుదేవరావు ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం స్థానిక వంకాయల వారి వీధి లోని ఓల్డ్ టౌన్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల వర్క్ బుక్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు వర్క్ బుక్స్ కరెక్షన్స్ చేసే సమయంలో విద్యార్థి రాసిన తప్పులను ఆ విద్యార్థికి విధిగా తెలియజేయా లన్నారు. కేవలం టిక్ పెట్టి సంతకాలు చేస్తే లాభం ఉండదన్నారు. విద్యార్థి దశలో ప్రాథమిక విద్య పునాది అన్నారు. తరగతి స్థాయికి తగిన బోధన ఉండాలన్నారు. విద్యార్థి పాఠశాలకు ఉత్సాహంగా వచ్చేలా, ఆసక్తికరమైన తరగతి గది ఉండాలన్నారు. ఆలోచనాత్మకమైన కృత్యాలు విద్యార్థికి హోం వర్క్‌గా ఇస్తే.. మర్నాడు స్కూల్‌కి వెళ్లి టీచర్‌ని జవాబు అడగాలనే భావనలో విద్యార్థి ఉంటాడన్నారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి హెచ్‌ఎం పివి.లక్ష్మి, ఉపాధ్యాయులు ఉన్నారు

నేరాలు ఘోరాలు

కోడి పందేలు ఆడుతున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి -మామిడికుదురు

మండలంలోని ఆదుర్రులో కోడి పందేలు ఆడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసి నట్లు నగరం ఎస్ఐ పి.సురేష్ మంగళవారం తెలిపారు. వారి వద్ద నుంచి 2 కోళ్లు, 2 కత్తులు, రూ.1750నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.

ప్రమాదానికి గురైన బస్సు

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న బస్సు

ప్రజాశక్తి-నల్లజర్ల

ఒడిశా రాష్ట్రం నబరంపూర్ నుంచి విజయవాడకు వెళుతున్న ఆర్‌టిసి బస్సు నల్లజర్ల చెక్ పోస్ట్ వద్ద మంగళవారం తెల్లవారుజామున అదుపుతప్పి విద్యుత స్తంభాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. తెల్లవారుజామున 5:15 గంటల సమయంలో అదుపుతప్పి రోడ్డు పక్కన విద్యుత్ స్తంభం, ఇతర ప్రైవేట్ ఎలక్ట్రికల్ బోర్డులను ధ్వంసం చేసుకుంటూ మరో మోటార్ బైక్‌ను ఢీకొంది. విద్యుత్తు స్తంభం విరిగిపోవడంతో వైర్లు తెగి బస్సుపై పడ్డాయి. బస్సు రన్నింగ్‌లో ఉన్నందున వెంటనే వైర్లు కింద పడిపోవడంతో ప్రమాదం తప్పింది అప్పటికి బస్సులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు కండక్టర్ మహంతి తెలిపారు. విద్యుత్ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపేశారు. ఇటీవల రుడా ఆధ్వర్యంలో సెంట్రల్ లైటింగ్‌కు సంబంధించి చెక్ పోస్ట్ నుంచి డివైడర్‌ను నిర్మిస్తున్నారు. రోడ్డును వెడల్పు చేయకుండా డివైడర్ పనులు చేపట్టడంతో ఇరుకుగా మారింది. ఈ కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

ప్రజాశక్తి - సామర్లకోట

ఈ నెల 17న సామర్లకోట పోలీసులు జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో దొరికిపోయిన ఇద్దరికి జైలు శిక్ష, జరిమానా న్యాయమూర్తి విధించారు. కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన వేమగిరి లోవరాజుకి రెండు రోజులు జైలుశిక్ష, కాకినాడకు చెందిన భూసా శ్రీనుకు రూ.10 వేలు జరిమానా కాకినాడ ఐదవ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పునిచ్చింది.

'స్నాక్ బ్రాండ్' విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ క్యాంపు కార్యాలయంలో మిల్లెట్ ఆహార పదార్థాల 'స్నాక్ బ్రాండ్' లోగో పోటీ విజేతలకు ట్రూ గుడ్ సంస్థ ఆధ్వర్యంలో బహుమతులను మంగళవారం ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా మంత్రి వేణు, ట్రూ గుడ్ సంస్థ ఎమ్‌డి రాజు భూపతితో కలిసి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ విద్యకు జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. విద్యార్థులు మానసిక పరిపక్వతతో సంపూర్ణ స్థాయి ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పోషక విలువలు గల ఆహారాన్ని అందిస్తోందన్నారు. మిల్లెట్ చిరుధాన్యాలతో తయారు చేసిన పోషక విలువలతో కూడిన నాణ్యమైన చిక్కీలను విద్యార్థులు తప్పనిసరిగా తినాలన్నారు. ఉభయ రాష్ట్రాలలో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన నలుగురికి ట్యాబ్‌లు, స్మార్ట్‌వాచ్‌లు, ల్యాప్‌ట్యాప్‌లను అందించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు మెరిట్ సర్టిఫికేట్‌లను అందిస్తున్నారని మంత్రి తెలిపారు. ట్రూ గుడ్ సంస్థ ఎమ్‌డి రాజు భూపతి మాట్లాడుతూ ఈ పోటీల్లో 5వేల మందికి పైగా పిల్లలు పాల్గొన్నారన్నారు. బహుళ రిటైల్, సంస్థాగత మార్గాల ద్వారా నెలకు 6 కోట్లకు పైగా పోషకమైన మిల్లెట్ స్నాక్ బార్‌లను విక్రయిస్తూ, ట్రూ గుడ్‌ను 2018లో స్థాపించామన్నారు.

ఘనంగా జనార్ధనస్వామి రథోత్సవం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరంలోని జనార్ధనస్వామి కళ్యాణం, రథోత్సవం కన్నుల పండువగా జరిగాయి. గ్రామంతో పాటూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తెల్లవారు జామునే ఆలయానికి చేరుకున్నారు. తొలుత గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. సాయంత్రం రథోత్సవాన్ని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న మంత్రి వేణు తదితరులు

ప్రణాళికతో పదిలం

- ఫిబ్రవరి 23 నుంచి ప్రీ ఫైనల్
- ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా కసరత్తు
- పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

విద్యార్థి దశలో పదో తరగతి కీలకమైంది. మార్చి 18వ తేదీ నుంచి పదో తరగతి ఫైనల్ పరీక్షలను నిర్వహించనున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు గరిష్ట స్థాయిలో మార్కులు సాధించేందుకు ప్రత్యేకంగా టార్గెట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్‌ను జిల్లా విద్యాశాఖ అమలు చేస్తోంది. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అధిక ఉత్తీర్ణత సాధన లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. విద్యార్థుల్లో ఆందోళనను పోగొట్టేందుకు మరిన్ని ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో చేసిన తప్పులను గుర్తించి తరగతి గదిలో వివరిస్తారు. మళ్లీ పరీక్షల్లో ఆ తప్పులు పునరావృతం కాకుండా చూడటం ప్రధాన లక్ష్యంగా ఉపాధ్యాయులు కసరత్తు చేస్తున్నారు. అందుకోసం పదో తరగతి విద్యార్థులకు టైం టేబుల్‌లో కూడా మార్పులు చేశారు. ఆయా సబ్జెక్టుల ఉదయం, సాయంత్రం స్టడీ అవర్ కవర్ అయ్యేలా ప్రణాళికను రూపొందించారు. ప్రతిరోజూ ఉదయం 8.30 ఉంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యార్థులకు పీరియడ్లు కేటాయించారు. నూతన విధానంలో విద్యార్థులకు ప్రతిరోజూ సబ్జెక్టుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. రెండు లాంగ్ పీరియడ్లలో మొదటి 45నిమిషాలు పరీక్షకు సన్నద్ధం చేసి రెండో 45 నిమిషాలలో పరీక్ష నిర్వహిస్తున్నారు. వీటి కోసం విద్యార్థులు ప్రత్యేకంగా నోట్ బుక్‌లు పెట్టి పరీక్షలను వాటిల్లోనే రాయిస్తున్నారు. సంబంధిత సబ్జెక్టు టీచర్లు ఆ సమాధానాలను మూల్యాంకనం చేసి విద్యార్థులు చేసిన తప్పులను గుర్తిస్తున్నారు. వాటిని వివరించి అవి పునరావృతం కాకుండా చూస్తారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పబ్లిక్ పరీక్షలు కసరత్తుగా ఫిబ్రవరి 23 నుంచి మార్చి 4 వరకు ప్రీ ఫైనల్ నిర్వహిస్తారు. ఈ పరీక్ష విద్యార్థులకు పబ్లిక్ తరహాలో మొత్తం సిలబస్‌పై ఉంటుంది. ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించటమే లక్ష్యంగా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు కసరత్తు చేపట్టారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు.

ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళిక

పదో తరగతి విద్యార్థుల గరిష్ట స్థాయిలో ఉత్తీర్ణత, ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా విద్యాశాఖ దీనిలో భాగంగా ప్రతిరోజూ పరీక్షలను నిర్వహిస్తున్నాము. విద్యార్థులను ఎ,బి,సి,డి గ్రేడులుగా గుర్తించి వెనుకబడిన విద్యార్థులను దీటుగా ఆడాప్షన్ తీసుకుని ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఫైనల్ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. ప్రతి రోజూ జరిగే పరీక్షల ద్వారా అభ్యసనపై విద్యార్థుల స్థాయిని పెంచేందుకు కృషి జరుగుతోంది.

- బి.దిలీప్‌కుమార్ డిప్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్, రాజమహేంద్రవరం

నిరాహార దీక్షలో కూర్చొన్న నాయకులు

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని పీపుల్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యదర్శి పి.వినీత్ డిమాండ్ చేశారు. పీపుల్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ జస్టిస్- మానవ హక్కులకై పోరాడు సాధించు సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో వెనుకబడిన 7 జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహాలో ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మానవ హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ అధ్యక్షులు ఎ.సురేష్, సహాయ కార్యదర్శి కృష్ణచైతన్య మాట్లాడుతూ మూడు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ దీక్షలకు సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, సిపిఐ నాయకులు కొండలరావు, బిఎస్‌పి నాయకులు విజయ్‌కుమార్, ట్యాక్సీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు ఎం.సత్యనారాయణ, గోదావరి ముస్లిం వెల్ఫేర్ అధ్యక్షులు రజాక్, బిసి సంఘం నాయకులు శంకరరావు మద్దతు తెలిపారు.

అందరికీ అండగా జగనన్న

వైఎస్ఆర్ కల్యాణ మస్తు, షాదీ తోఫా పంపిణీలో ఎంపీ భరత్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్రంలో అన్ని వర్గాల వారికీ ఇంటి పెద్దగా, అన్నగా..అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉంటున్నారని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. వైఎస్ఆర్ కల్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా 5వ విడత సొమ్ములను వర్చువల్‌గా సిఎం జగన్ మంగళవారం విడుదల చేశారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ మాధవీలత అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ఎంపీ పాల్గొన్నారు. జిల్లాలో 5వ విడతగా కులాంతర వివాహాలు చేసుకున్న 32 జంటలకు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు, విభిన్న ప్రతిభావంతులకు మొత్తం 315 మందికి రూ.2.53 కోట్ల సాయాన్ని అందించారు. ఎంపీ భరత్ మాట్లాడుతూ గత టిడిపి పాలనలో 17,709 మందికి రూ.68.68 కోట్లు చెల్లించాల్సి ఉండగా మంజూరు చేయలేదన్నారు. వైసిపి అధికారంలోకొచ్చాక కల్యాణ మస్తు, మైనారిటీలకు షాదీ తోఫా ఆర్థిక సాయాన్ని పెంచడమే కాకుండా క్రమం తప్పకుండా మంజూరు చేస్తోందన్నారు. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా రూ.427.27 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి వివాహ సమయంలో ఆసరాగా నిలిచేందుకు కళ్యాణ మస్తు, షాదీ తోఫాను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎం.షర్మిలారెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం.సందీప్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కెఎస్.జ్యోతి, ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చెక్కును అందిస్తున్న ఎంపీ మార్గాని భరత్, కలెక్టర్ మాధవీలత

49వ డివిజన్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని 49వ డివిజన్‌లో టిడిపి నాయకులు దుత్తరపు గంగాధర్, నేమాలి శ్రీను ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలను పంచుతూ జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు. వైసిపికి మరో అవకాశం ఇస్తే పేదల బతుకులన్నీ భారమవుతాయన్నారు. ప్రజల కష్టాలు తీరాలంటే టిడిపికి పట్టం కట్టాలన్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధి మసిపూసి మారేడు కాయ చేసే విధంగా నగరంలో పనులు చేపట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని విమర్శించారు.

CHANGE OF NAME

I Undersigned KOVIRI BANGARIAH (Old Name) S/o K.Ammorayya, D.No. 48-4-40, surada vari street, municipal school, golila peta, Kakinada (Urban), East Godavari, Andhra Pradesh-533002. Have changing my name from KOVIRI BANGARIAH (Old Name) to **KOVIRI BANGARAYYA** (New Name) henceforth I am being called as **KOVIRI BANGARAYYA** (New Name) for all Purposes.

In the Court of the Senior Civil Judge at Kakinada

E.P. No. 2/2023 in **O.S. No. 186/2014**

Between:
Karri Lakshmi Narayana Reddy ...DHr
AND
Nalla Ramesh ...JDr

To:
Nalla Ramesh, S/o. Ambedkar, R/o. D.No. 54-4-D1, Vogipolamma gari Street, Near Small Market, Jagannadhapuram, Kakinada Town and Mandal.

పై నెంబరు అమలు గ్రంధములో JDr అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను మరియు పోస్టల్ ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండగా తప్పించుకొని తిరుగుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 29-2-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై అమలు గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డా॥ మేడపాటి ధర్మారెడ్డి
అడ్వకేట్, ప్రతాప్‌నగర్, కాకినాడ
సెల్: 8099505050
సిహెచ్.ఎస్.ఆర్.కె.నాగేశ్వరరావు
అడ్వకేట్, అమలాపురం

వైభవంగా అక్కదేవతల ఉత్సవాలు

హోం మంత్రి వనిత ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - గోపాలపురం

భీమోలు గ్రామ శివారు 300 ఏళ్ల చరిత్ర గల అక్క దేవతల ఆలయం వద్ద ఉత్సవాలు ఘనంగా నిర్వహించి మంగళవారం అన్నసమారాధన చేపట్టామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 300 ఏళ్ల క్రితం కొండల నడుమ ఈ ఆలయం నిర్మించారన్నారు. ఏకశిలపై ఏడుగురు అక్కాచెల్లెళ్ల ప్రతిమలు చెక్కబడి ఉన్నాయని, అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో కొలుస్తారన్నారు. భీష్మ ఏకాదశి రోజున అక్కదేవతల ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. వేలాది సంఖ్యలో భక్తులు ఇక్కడి వస్తారన్నారు. కోలాటం, గరగలు ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వమించారు.

దర్శించుకున్న హోం మంత్రి వనిత

గోపాలపురం మండలం భీమోలులో అక్క దేవతల అమ్మవార్లను రాష్ట్ర హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత దర్శించుకున్నారు. సర్పంచ్ అన్నపు వెంకటలక్ష్మి మంత్రికి బొట్టు పెట్టి సంప్రదాయంగా ఆహ్వానించారు. సర్పంచ్ ఆధ్వర్యంలో గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు తదితరులు అక్కదేవతలను దర్శించుకున్నారు అనంతరం గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన కోలాటాన్ని కాసేపు తిలకంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హోం మంత్రి వనితను ఆహ్వానిస్తున్న సర్పంచ్ వెంకటలక్ష్మి

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: KAKINADA
O.S. 694/2021; I.A. 665/2021

Between:
CHIRLA VIJAYA BHAVANI REDDY ...Petitioner
and
KANNEGANTI (KONNEGANTI) INDIRA ...Respondent

To,
Kanneganti (Konneganti) Indira,
W/o. Durganand, Hindu
Aged 60 Years, House Wife,
resident of D.No. 16-23-65/2,
Road No. 2, Pallamraju Nagar,
Kakinada, Kakinada JCJC.

పై నెంబరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఉత్తర్వులమేరకు మీకు నోటీసు ఈ ప్రకటన పూర్వకంగా తెలియచేయడమైనది. మీరు **ది. 13-03-2024 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

|| By Court Order ||
VASUDHA SRINIVASU B.Sc., B.L.
ADVOCATE
Flat - 4, Bharani Apartments,
Kamaladevi St., Gandhi Nagar,
KAKINADA. Cell : 98486 54030
Kakinada. Dt: 20-2-2024

నోటీసు

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 78/2023

Between:
Canara Bank, మండపేట బ్రాంచి, Rep. by its Manager. -వాది
AND
బలభద్రుని శ్రీనివాస్, S/o. నాగ సుబ్రహ్మణ్య సత్యం, డో.నెం. 28-2-19, వల్లూరివారి వీధి, మండపేట. -ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తము పై కోర్టులో **దివి. 21-3-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున ప్రతివాది పై తేదీన ఉదయం 10.30 ని॥లకు** కోర్టుకు హాజరు కావలెను. లేనిచో ప్రతివాది పరోక్షమున తీర్మానము కాబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.

(By Order of the Court)
S.V.V.S.N.MURTHY
Advocate & Notary
ఆలమూరు Alamuru
ది.21-2-2024 Cell: 9490353522

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: KAKINADA
O.S. 694/2021

Between:
CHIRLA VIJAYA BHAVANI REDDY ...Plaintiff
and
KANNEGANTI (KONNEGANTI) INDIRA ...Defendants

To,
Kanneganti (Konneganti) Indira,
W/o. Durganand, Hindu
Aged 60 Years, House Wife,
resident of D.No. 16-23-65/2,
Road No. 2, Pallamraju Nagar,
Kakinada, Kakinada JCJC.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారి ఉత్తర్వులమేరకు మీకు నోటీసు ఈ ప్రకటన పూర్వకంగా తెలియచేయడమైనది. మీరు **ది. 13-03-2024 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

|| By Court Order ||
VASUDHA SRINIVASU B.Sc., B.L.
ADVOCATE
Flat - 4, Bharani Apartments,
Kamaladevi St., Gandhi Nagar,
KAKINADA. Cell : 98486 54030
Kakinada. Dt: 20-2-2024

గోపాలపురం- దొండపూడి రోడ్డుకు మోక్షం

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం-దొండపూడి రోడ్డు పనులకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. రూ.2.5 కోట్ల నిధులతో నూతన రోడ్డు నిర్మాణ పనులకు హోం మంత్రి తానేటి వనిత మంగళవారం శంకుస్థాపన చేశారు. టెంకాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడారు. సుమారు 7 గ్రామాల ప్రజలు ఈ రోడ్డులో ప్రయాణాలు చేస్తున్నారన్నారు. పోలవరం వెళ్లేందుకు ఈ మార్గం ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ రోడు నిర్మాణానికి రూ.2.5 కోట్లు మంజూరయ్యాయన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. ప్రజల అవస్థలు తీర్చేందుకు నిధులు సాంక్షన్ చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గోపాలపురం నుంచి దొండపూడి వరకు రోడ్డు 12 అడుగుల వెడల్పుతో 8.2 కిలోమీటర్ల మేర ఈ రోడ్డును నిర్మించనున్నారు. ఎస్‌వి కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఈ పనులను చేపట్టనుంది. ఆరు నెలల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉందని, రెండేళ్ల పాటు మెయింటెనెన్స్ ఉంటుందని అధికారులు తెలిపారు. ఇటీవల చిట్యాల నుంచి దుద్దుకూరు వరకు 4.5 కిలోమీటర్లు రూ.1.20 కోట్లతో రోడ్డు నిర్మించినట్లు ఆర్ అండ్ బి డిఇ బివి.రమణ, ఎఇ ఎం.శ్రీనివాస్‌విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, జడ్‌పిటిసి సభ్యులు కె.లలిత, సొసైటీ అధ్యక్షులు కూసం రామ్మోహన్‌రెడ్డి, వెలగా శ్రీరామ్మూర్తి, యండపల్లి శేఖర్‌బాబు, నియోజకవర్గ పరిశీలకులు గన్నమని వెంకటేశ్వరరావు, సర్పంచులు కురుకూరి ధనలక్ష్మి, జొన్నకూటి మణమ్మ, మల్లిపూడి అచ్చిబాబు, పైడి శిరీష, వైస్ ఎంపిపి బాదిన వెంకటేశ్వరమ్మ, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి వనిత

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A. 497/2023, FDP 6/2022
FDIA 424/2022, O.S. 886/2014

Between:
బొంతుపల్లి @ బొడ్డుపల్లి సత్య వసుంధర -పిటీషనర్
AND
1. బొంత రమేష్‌బాబు, S/o. సూర్యనారాయణ, వయస్సు 52 సం॥లు, R/o. D.No. 2-256, వలసపాకల, వాకలపూడి శివారు, కాకినాడ మండలం, కాకినాడ జిల్లా.
2. లింగాల విజయదుర్గ, W/o. శ్రీనివాసరావు, వయస్సు 49 సం॥లు, ఫ్లాట్ నెం.8, 4వ ఫ్లోర్, సరోజిని టవర్స్, వీధి నెం. 21, CBM కాంపౌండ్, విశాఖపట్నం.
3. కిల్లంశెట్టి సాయి శైలజ, W/o. రవిప్రసాద్, ఫ్లాట్ నెం. జి4, చంద్రతేజ అపార్ట్‌మెంట్, వీధి నెం.21, CBM కాంపౌండ్, విశాఖపట్నం.
-1, 2, 3 రెస్పాండెంట్లు

పై గ్రంధంలో SBI, APSB క్వార్టర్స్ బ్రాంచ్, కాకినాడ నందు బొంతు సూర్యకాంతం గోల్డ్ లోన్ A/c. No. 62282408721 అకౌంట్ నందు కుదువబెట్టిన 27 గ్రాములు బంగారం ఆభరణములను, పై కోర్టు ఆర్డర్ ప్రకారం అడ్వకేట్ కమిషనర్ అయిన నేను సదరు 27 గ్రాములు బంగారు ఆభరణములను **ది. 02-3-2024వ తేదీన 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు యందు ఉదయం 11 గంటలకు** బహిరంగ వేలం జరుపుచున్నందున ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.

డి.వెంకట్రావు, అడ్వకేట్ కమిషనర్
రాజమండ్రి రాజమండ్రి
20-2-2024 సెల్: 9948258114

IN THE COURT OF THE HON'BLE IST ADDL.JUNIOR CIVIL JUDGE CUM XII ADDL METROPOLITIAN MAGISTRATE AT: RAJENDERNAGAR
O.S.No. 521 of 2021

Between:
Sri Kottapalli Trinaga Raju and another ...Plaintiffs
AND
Sri Pallacholla Ayyappa Naidu and others ...Defendants

To,
(1) Appana VSND Ganeshwara Rao S/o. Not known to the Plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Not Known, Occ: not Known to the plaintiff ,Hno : 4-76, MangenaVarri Street, Lakkavaram (V),Malikipuram Mandal,E.G.District-Pin-533 254.A.P.State. (D-7)
(2) Aniki Kumar S/o. not known to the plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Major, Occ: not Known to the plaintiff ,Hno : 4-76, MangenaVarri Street, Lakkavaram (V),Malikipuram Mandal,E.G.District-Pin-533 254.A.P.State. (D-8)
(3) Dorababu Rajolu S/o. not known to the plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Major , Occ: not Known to the plaintiff ,Hno : 4-76, MangenaVarri Street, Lakkavaram (V),Malikipuram Mandal, E.G.District-Pin-533 254.A.P.State. (D-9)
(4) Mangena shiva Sankar Prasad S/o. nor known to the plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Major, Occ: not Known to the plaintiff , Hno : 4-76 ,Mangena Varri Street, Lakkavaram (V),Malikipuram Mandal,E.G.District- Pin-533 254. A.P.State. (D-10)
(5) P.shareen Babu S/o. not known to the plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Major , Occ: not Known to the plaintiff ,Hno : 4-76,MangenaVarri Street, Lakkavaram (V),Malikipuram Mandal,E.G.District-Pin-533 254.A.P.State. (D-11)

Please take notice that the Plaintiffs has filed the above suit for Declaration and cancellation of sale deeds and Recovery of Possession , hence hon'ble court was order to appear before the court and the matter is posted to **01-03-2024 at 10:30am** for your appearance the above said court in person or by an Advocate duly instructed. If you fail to appear before the above said court the matter will be heard and determined in accordance with law.

(BY ORDER OF THE COURT)
V.UMAPATHI SARMA,
B.NARASIMULU
ADVOCATES,
HNo: 10-3-311/4. CASTLEHILLS, ROAD NO:2,VIJAYANAGAR COLONY,HYDERABAD.
CELLNO: 9849765318

మహారాజశ్రీ ఛైర్మన్ మోటార్ యాక్సిడెంట్ క్లెయిం ట్రిబ్యునల్-కమ్-మొదటి అదనపు జిల్లా న్యాయస్థానం-సూర్యాపేట
O.P. No: 176 of 2019

Between:
1. రింగు ఆర్యా తండ్రి: యాదగిరి(లేట్) వయస్సు: 11సం॥లు (మైనర్ కాబట్టి నాయనమ్మ రింగు బక్కమ్మ సంరక్షకురాలు)
2. రింగు బక్కమ్మ భర్త: ముత్తయ్య(లేట్) వయస్సు: 66 సం॥లు .....వాదులు
మరియు
1. A.అంజమ్మ W/o వెంకటరావు
2. కుకునూరి సోమరాజు S/o వెంకటరావు
టు:
1. A.అంజమ్మ W/o వెంకటరావు వయస్సు: మేజర్, వృత్తి: బిజినెస్ R/o జెగురుపాడు, మండలం:కడియం, జిల్లా: తూర్పుగోదావరి, A.P
2. కుకునూరి సోమరాజు S/o వెంకటరావు, వయస్సు: 56 సం॥లు, వృత్తి: డ్రైవర్ R/o ధవళేశ్వరం, రాజమండ్రి పట్టణం, తూర్పుగోదావరి జిల్లా. A.P

మీపై వాది పైన చూపబడిన కోర్టులో దావా వేసినారు. అట్టి దావాలో ఎన్నిసార్లు సమన్స్ పంపినను మీనుండి వాపస్ వచ్చినవి. కాబట్టి ఈ ప్రకటనను మీరు నోటీస్‌గా భావించగలరు. పై దావా మీయొక్క హాజరు నిమిత్తము **తేది: 05-03-2024 రోజున కలదు.** కావున మీరు స్వయంగా గానీ, మీ ఆర్డర్ పొందిన న్యాయవాది గారి ద్వారా గానీ పైకోర్టులో ఉదయం 10:30 ని॥లకు హాజరై జవాబు దాఖలు చేసుకొగలరు. లేనిచో పై దావా మీపరోక్షంగా తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//
ఇట్లు
దపుకు మల్లయ్య MA, LLM,
ఆర్. శంకరయ్య BA LLB,
దపుకు వంశీ B.Tech. LLB (Honors),
అడ్వకేట్స్, సూర్యాపేట
సెల్: 9948245650

చంటియ్యకు గిరజాల అభినందన

ప్రజాశక్తి- కడియం

సత్యదేవ నర్సరీ అధినేత పుల్లా చంటియ్యను బాధ్యత సేవా సంస్థ అధ్యక్షులు గిరజాల బాబు పూలమాలతో సత్కరించి అభినందించారు. నర్సరీ రంగానికి విశేష సేవలందించి అనేక కొత్త వంగడాలకు రూపకల్పన చేసి నూతన మొక్కలను సృష్టించడంలో గుర్తింపుగా మండలంలోని కడియపులంక శ్రీ సత్య దేవా నర్సరీఅధినేత పుల్లా చంటియ్య ఇటీవల గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్, భారత కేల్ రత్న అవార్డులు అందుకున్న విషయం విధితమే. ఇటీవల సుమారు లక్షకు పైగా మొక్కలతో అయోధ్య రామ మందిరాన్ని తీర్చి దిద్దినందుకుగాను ఎంతో ప్రతిష్టాత్మకమైన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, మిరాకిల్ వరల్డ్ రికార్డుల్లో చోటు సంపాదించారు. ఈ సందర్భంగా గిరిజాల ఆయన్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఆర్ఎస్ఎన్. మూర్తి, పిండి నాగరాజు, దొరబాబు, వాసు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి

హోం మంత్రి తానేటి వనిత

ప్రజాశక్తి - గోపాలపురం

వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివని హోం శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. వాలంటీర్లకు అవార్డులను ప్రదానోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంగళవారం స్థానిక అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలో మొత్తం 262 మంది వాలంటీర్లకు అవార్డులను ప్రదానం చేశారు. కరగపాడు సచివాలయానికి చెందిన బాలిన స్వామికి సేవా వజ్ర, వాదాలకుంటకు చెందిన పెద్దిరాజుకు సేవారత్న అవార్డులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ అవినీతి, వివక్షకు తావు లేకుండా సేవలందిస్తున్న వాలంటీర్ల సేవలను గుర్తించి వారికి ప్రోత్సాహకంగా అవార్డులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. వరుసగా మూడవ ఏడాది వాలంటీర్లకు వందనం పేరుతో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేయడం ఎంతో సంతోషకరమన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యు.సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ కూసం రామ్మోహన్ రెడ్డి, వెలగా శ్రీరామ్మూర్తి, సర్పంచ్ పైడి శిరీష, యండపల్లి శేఖర్ బాబు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల ధికారులు, నాయకులు, సచివాలయాల కో-ఆర్డినేటర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వాలంటీర్లకు పురస్కారాలు అందిస్తున్న మంత్రి వనిత

గొల్లప్రోలు నగరపంచాయతి కార్యాలయం

ఆర్.ఓ.సి. నెం. 10/2024/ఎ1 తేది.20-02-2024

2వ ప్రకటన బహిరంగ వేలం నోటీసు

గెజిట్ నెం. 52/2024, ది. 08-02-2024వ తేదీ నందు ఆమోదించబడిన రేట్లు ప్రకారం గొల్లప్రోలు నగరపంచాయతీ వారు నిర్ణయించిన హద్దులలో 2024-2025 సంవత్సరమునకు డైలీ మార్కెట్టు రోడ్డు మార్జినుల యందు రుసుములు (ఆశీలు) వసూలు చేసుకొనుటకు రెండవ బహిరంగ వేలం ది. 28-02-2024వ తేదీ బుధవారం ఉదయం 11.00 గం॥లకు గొల్లప్రోలు నగరపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించబడును.

వేలం పాటలో పాల్గొనదలచిన వారు కమిషనరు, గొల్లప్రోలు నగరపంచాయతీ వారి పేరున లక్ష రూపాయలు డి.డి లేదా నగదు రూపంలో డిపాజిట్ చేయవలెను మరియు రూ. 3,00,000/- మూడు లక్షల రూపాయలకు సాల్వెన్సీ సర్టిఫికెట్ సదరు ఆస్తి తాలూకు దస్తావేజులు, ఇ.సి., గొల్లప్రోలు నగరపంచాయతీ కార్యాలయంలో సమర్పించిన వారు మాత్రమే పాటలో పాల్గొనుటకు అర్హులు అని తెలియపర్చడమైనది. ఇతర వివరములకు కార్యాలయ పని వేళలో సంబంధిత సిబ్బందిని సంప్రదించవలెను.

గమనిక: వేలం పాటలో మార్కెట్ హక్కులు పొందిన వారు తప్పనిసరిగా లీజు అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ చేయించి కార్యాలయమునకు దాఖలు చేయవలెను. ఆవిధముగా చేయని యెడల లీజు రద్దు చేయబడునని తెలియపర్చడమైనది.

సం/- **శ్రీ టి.రవికుమార్**
కమిషనరు, గొల్లప్రోలు నగరపంచాయతి